క్లుప్తంగా

చంద్రబాబు తెచ్చిన కష్టం!



టెక్కలి యూనియన్ బ్యాంక్ వద్ద పింఛన్‌దారుల పడిగాపులు

టెక్కలి: టీడీపీ నాయకుడు చంద్రబాబు వ్యవహార శైలితో పింఛన్‌దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రెండు నెలల క్రితం వరకూ వలంటీర్లు లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి పింఛన్ డబ్బులను అందజేసేవారు. అయితే ఎన్నికల నేపథ్యంలో కోర్టుకు వెళ్లి వలంటీర్ల సేవలు ప్రజలకు అందకుండా చంద్రబాబు చేశారు. దీంతో రెండు నెలలుగా పింఛన్‌దారులు కష్టాలు పడుతున్నారు. ఈ నెలకు సంబంధించి పింఛన్ మొత్తాన్ని బ్యాంకు ఖాతాలకు జమ చేశారు. ఈ డబ్బులను తీసుకోవడానికి వృద్ధులు మండుటెండలో బ్యాంకుల వద్ద పడిగాపులు కాస్తున్నారు. చంద్రబాబు పింఛన్‌దారులకు కష్టాలు తెచ్చినప్పటికీ వాటిని దీటుగా ఎదుర్కొంటూ ప్రభుత్వం పింఛన్ అందజేయడంలో నిమగ్నమైంది.

శతాధిక వృద్ధురాలుకి కృష్ణదాస్ నివాళి



సీతారామమ్మ మృతదేహానికి నివాళులర్పిస్తున్న కృష్ణదాస్

సారవకోట: కుమ్మరిగుంట గ్రామానికి చెందిన శతాధిక వృద్ధురాలు యాళ్ల సీతారామమ్మ (103) అంత్యక్రియలలో నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ గురువారం పాల్గొన్నారు. ఈమె ధర్మాన సోదరులకు పెద్దమ్మ అవుతారు. దీంతో కుమ్మరిగుంటలో జరిగిన అంత్యక్రియలకు కృష్ణదాస్ హాజరైన సీతారామమ్మ మృతదేహానికి నివాళులర్పించారు. ఎంపీపీ చిన్నాల కూర్మినాయుడు ఉన్నారు.

ఇద్దరు వలంటీర్లు రాజీనామా

టెక్కలి: టెక్కలిఐదో గ్రామ సచివాలయం నుంచి ఇద్దరు వలంటీర్లు గురువారం రాజీనామా చేశారు. ఎంపీటీసీ సభ్యుడు వాకాడ శ్రీధర్‌రెడ్డి సమక్షంలో వలంటీర్లు తమ రాజీనామా పత్రాలను పంచాయతీ అధికారులకు అందజేశారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయానికి తమవంతు కృషి చేస్తామన్నారు.

నేటినుంచి నీటి సరఫరా

నరసన్నపేట: మేజరు పంచాయతీ నరసన్నపేటకు నీటిని అందించే పైపు లైన్ మరమ్మతులు పూర్తి చేశామని ఈవో నవర చిన్నారావు గురువారం తెలిపారు.
శుక్రవారం నుంచి పట్టణంలోని అన్ని వీధులకు యథావిధిగా నీటిని సర ఫరా చేస్తామని వెల్లడించారు. దేవాది వద్ద పై పులైన్ మరమ్మతుకు గురైనవిషయం విదితమే.

సాయి భక్తుల మజ్జిగ పంపిణీ

నరసన్నపేట: స్థానిక కాలేజీ రోడ్డు ఎదురుగా పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన చలివేంద్రంలో గురువారం మారుతీనగర్ సాయి మందిరానికి చెందిన భక్తులు మజ్జిగ పంపిణీ చేశారు.

రేషన్ బండి..
కష్టాలు తీరాయండి

గుర్తున్నాయా ఆ రోజులు.. రేషన్ తీసుకోవాలంటే గంటల తరబడి నిరీక్షించాల్సి వచ్చేది. వేలి ముద్ర పడకపోయినా, నెట్‌వర్క్ లేకపోయినా నిరాశగా వెనుదిరగాల్సి వచ్చేది. కూలి పని మానుకుని మరీ డీలర్ షాపు వద్ద పడిగాపులు కాయాల్సిన పరిస్థితులు ఉండేవి. మరి ఇప్పుడో.. ఇంటి వద్దకే వాహనం వస్తోంది. పెద్దగా ప్రయాస లేకుండానే రేషన్ అందుతోంది.
ఈ ఎండీయూ వాహనాల ద్వారా యువతకు ఉపాధి కూడా దొరికింది. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో జరిగిన మేలు ఇది.

టెక్కలి మండలం లింగాలవలస పంచాయతీ హరిపురం గ్రామంలో లబ్ధిదారుల చెంతకే ఎండియూ వాహనాలతో రేషన్ సరుకులు ఇస్తున్న ఆపరేటర్లు (ఫైల్)



- విప్లవాత్మకంగా ఇంటికే రేషన్ పంపిణీ పథకం
- గత ప్రభుత్వంలో రోజుల తరబడి పడిగాపులు
- ఎండీయూ వాహనాలతో యువతకు ఉపాధి



టెక్కలి:

టెక్కలి మండలం లింగాలవలస పంచాయతీ పరిధి హరిపురం గ్రామానికి చెందిన రోణంకి ఆదిలక్ష్మి ఐదేళ్ల కిందటి వరకు రేషన్ బియ్యం కోసం ఐదు కిలోమీటర్ల దూరంలోని లింగాలవలస వెళ్లేవారు. అక్కడ రెండు మూడు రోజులు పడిగాపులు కాస్తే తప్ప రేషన్ అందేది కాదు. ఒక్కోసారి సాంకేతిక కారణాలు చెప్పి రేషన్ బియ్యం ఇచ్చేవారు కాదు. ఆదిలక్ష్మికే కాదు వేలాది మందికి ఇదే పరిస్థితి ఎదురయ్యేది. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సీఎం అయ్యాక ప్రవేశపెట్టిన ఎండీయూ వాహనాలతో ఈ అవస్థల న్నీ మటుమాయమైపోయాయి. ఇంటి వద్దనే రేషన్ బియ్యం అందుతోంది. గత టీడీపీ ప్రభుత్వం పాలన వరకు జిల్లా వ్యాప్తంగా మారుమూల గిరిజన గ్రామాలు, పల్లెల్లో రేషన్ లబ్ధిదారులకు రేషన్ సక్రమంగా అందేది కాదు. ఒక్కో నెల సాంకేతిక కారణాలతో రేషన్ బియ్యం అందని దుస్థితి ఉండేది. అలాంటి పరిస్థితులకు స్వస్తి పలికేలా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రూపకల్పన చేసిన ఇంటి వద్దకే రేషన్ బియ్యం పంపిణీ పథకం ఒక విప్లవాత్మకంగా మారింది. ఈ పథకం ద్వారా ఒక వైపు లబ్ధిదారు ల చెంతకే రేషన్ అందడంతో పాటు సుమారు 844 మంది నిరుద్యోగ యువతకు ఎండీయూ వాహనాల ద్వారా ఉపాధి లభించింది.

422 ఎండీయూ వాహనాలతో..

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రూపకల్పన చేసిన ఇంటి వద్దకే రేషన్ వ్యవస్థతో ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా సుమారు 422 ఎండీయూ వాహనాలతో ప్రతీ నెల 6,74,871 రైస్ కార్డుల్లో ఉన్న సుమారు 19,88,491 సభ్యులకు రేషన్ సరుకులు అందజేస్తున్నారు. ఈ వ్యవస్థ వల్ల ప్రతి నెలా ఇంటి వద్దకే రేషన్ అందుతోందని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

పనులు మానుకునేవాళ్లం



తెలుగుదేశం ప్రభుత్వంలో రేషన్ బియ్యం కావాలంటే, మా కూలి పనులు మానుకుని రోజుల తరబడి టెక్కలిలో డీలర్ దగ్గరకు, మా ఊరికి తిరిగే వాళ్లం. ఒక్కో సారి బియ్యం ఇచ్చే వాళ్లు కాదు. బియ్యం లేకపోవడంతో మా ఊరిలో అందరూ ఇబ్బందులు పడేవాళ్లం. ఇప్పుడు జగనన్న పాలనలో మా ఊరికే రేషన్ బియ్యం వస్తున్నాయి.

– కిల్లాన రిబ్బిక, నవరగోపాలపురం, టెక్కలి మండలం.

రోజుల తరబడి తిరిగేవాళ్లం



గత టీడీపీ ప్రభుత్వంలో ప్రతి నెల రేషన్ బియ్యం కోసం రోజుల తరబడి తిరిగేవాళ్లం. ఉదయాన్నే ఇంటి నుంచి ఆటోలతో బయల్దేరి రేషన్ డిపో దగ్గరకు వెళితే, అక్కడ గంటల కొద్దీ కాపలా కాసేవాళ్లం. ఒక్కో సారి రెండు మూడు రోజులు గడచిన తర్వాత రేషన్ బియ్యం ఇచ్చేవాళ్లు. ఇప్పుడు మా ఊరికే రేష న్ బండి వస్తోంది. సీఎం జగన్ బాబు దయ వల్ల రేషన్ కష్టాలు తీరాయి.

– రోణంకి ఆదిలక్ష్మి, హరిపురం,లింగాలవలస పంచాయతీ, టెక్కలి మండలం

ఊరంతా వైఎస్సార్‌సీపీకి మద్దతు

- కొండలక్కివలస గ్రామప్రజల నిర్ణయం

పోలాకి: గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించిన ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ వెంటే తామంతా కలసి నడుస్తామని గంగివలస పంచాయతీ పరిధిలో కొండలక్కివలస గ్రామ ప్రజలు తేల్చి చెప్పారు. వైఎస్సార్‌సీపీ బీసీసెల్ జోనల్ ఇన్‌చార్జి, జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణచైతన్య ఆ గ్రామానికి గురువారం ఎన్నికల ప్రచారానికి వెళ్లగా ప్రజలంతా అపూర్వ స్వాగతం పలికారు. గ్రామ మహిళలు మాట్లాడుతూ.. కొండలక్కివలస మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్నప్పటికీ ఏ నాయకుడూ ఇప్పటివరకు పట్టించుకోలేదన్నారు. కృష్ణదాస్ చొరవతో తారురోడ్డు వేసిన తరువాత అన్ని పార్టీల వారు ఆ రోడ్డుపై ఓటు అడగటానికి గ్రామానికి వస్తున్నారని ఎద్దేవా చేశారు. ఊరంతా ఈసారి ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి మద్దతు పలకాలని నిర్ణయించుకున్నట్లు స్పష్టం చేశారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, మండల పరిషత్ సలహాదారు ముద్దాడ భైరాగినాయుడు, వైస్ ఎంపీపీ కోట అప్పారావు, మండల పార్టీ అధ్యక్షుడు కణితి కృష్ణారావు,సర్పంచ్ బంకా చక్రధర్ ఉన్నారు.



కృష్ణచైతన్య సమక్షంలో వైఎస్సార్‌సీపీకి మద్దతు ప్రకటిస్తున్న కొండలక్కివలస మహిళలు

ఆదిత్య కళాశాలకు బ్రైనో విజన్ అవార్డు

టెక్కలి: టెక్కలి ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలకు బ్రైనో సంస్థ ఆధ్వర్యంలో బెస్ట్ అకడమిక్ భారత్ ఎడ్యుకేషన్ ఎక్స్‌లెన్స్ అవార్డు దక్కింది. ఈ విషయాన్ని కళాశాల డైరెక్టర్ వి.వి.నాగేశ్వరరావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇటీవల బ్రైనో సంస్థ అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన ఆన్‌లైన్ వర్క్‌షాప్‌లో భాగంగా అత్యంత ప్రతిభను కనబరచిన ఐదు కళాశాలలను గుర్తించారు. వీటిలో ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల ఒకటన్నారు. వర్క్‌షాప్‌ను విజయవంతం చేయడంలో సీఎస్ఎం, సీఎస్‌డీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆరంగి దశరథ ఎనలేని కృషి చేశారని పేర్కొన్నారు. ఇటీవల విశాఖపట్టణం ఆంధ్రా యూనివర్సిటీలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా అవార్డుతో పాటు నగదు ప్రోత్సాహకాన్ని అందుకున్నట్టు పేర్కొన్నారు. డైరెక్టర్ నాగేశ్వరరావుతో పాటు ప్రిన్సిపాల్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, హెచ్‌వోడీ ఎంవీబీ చంద్రశేఖర్ తదితరులు దశరథను అభినందించారు.

45 మద్యం బాటిళ్ల స్వాధీనం

కోటబొమ్మాళి: మద్యం బాటిళ్లను అక్రమంగా తరలిస్తున్న వ్యక్తిని ఎస్ఈబీ సిబ్బంది గురువారం అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి 45 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. జలుమూరు మండలం రామయ్యవలసకు చెందిన బొడ్డేపల్లి రామారావు గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తుండగా కోటబొమ్మాళి ఎస్ఈబీ సీఐ గాయత్రి ఆధ్వర్యంలో సిబ్బంది దాడిచేసి పట్టుకున్నారు. 45 బాటిళ్లను స్వాధీనం చేసుకొని అరెస్టు చేసినట్టు సీఐ గాయత్రి చెప్పారు.

తల్లిదండ్రులకు పాద పూజ

టెక్కలి: మాతృశ్రీ ఈశ్వరమ్మ వారోత్సవాల్లో భాగంగా స్థానిక రోటరీనగర్‌లోని సత్యసాయి ప్రశాంతి మందిరంలో గురువారం తల్లిదండ్రులకు పాద పూజలు నిర్వహించారు. 70 మంది బాల వికాస్ చిన్నారులంతా వారి తల్లిదండ్రులకు పాద పూజలు చేశారు. బాల వికాస్ జిల్లా సమన్వయకర్త శశికాంత్, జోన్ యూత్ కోఆర్డినేటర్ చరణ్, టెక్కలి జోనల్ బాల వికాస్ ఇన్‌చార్జి ఎల్.లలిత ఉన్నారు.

టీడీపీకి ఓటు అడిగే హక్కు లేదు

- నరసన్నపేట అభివృద్ధిని పట్టించుకోని ఎంపీ రామ్మోహన్‌నాయుడు
- కింజరాపు కుటుంబానికి డమ్మీ రమణమూర్తి
- ఉర్లాం సభలో వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్



నరసన్నపేట: మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్. చిత్రంలో ధర్మాన కృష్ణచైతన్య

నరసన్నపేట: జిల్లాను, నరసన్నపేటను పూర్తిగా పట్టించుకోని టీడీపీకి ఓట్లు అడిగే హక్కు లేదని శ్రీకాకుళం పార్లమెంటరీ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి పేరాడ తిలక్ అన్నారు. తన పదేళ్ల ఎంపీ పదవీ కాలంలో రామ్మోహన్నాయుడు చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పగలరా అని ప్రశ్నించారు. ఉర్లాం పంచాయతీ పరిధిలో గురువారం సాయంత్రం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉర్లాం మార్కెట్ కూడలి వద్ద ప్రచార రథం పైనుంచి తిలక్ మాట్లాడారు. ఉర్లాం రైల్వేస్టేషన్‌ను రామ్మోహన్నాయుడు పూర్తిగా వదిలేశారని విమర్శించారు. టీడీపీ కూటమి 2014లో ఇచ్చిన మేనిఫెస్టోను అమలు చేయలేదని.. ఇప్పుడు మళ్లీ ఏముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతారని అన్నారు. వారికి అధికారం ఇస్తే ప్రజలను నట్టేట ముంచుతారన్నారు. ఈ నెల 13వ తేదీన ప్రతీ ఒక్కరూ విజ్ఞతతో ఆలోచించి మీకు మేలు జరిగిందని భావిస్తే వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు ఓటు వేయాలని కోరారు. ఆ ఒక్క రోజు తప్పు చేసి టీడీపీకి ఓటు వేస్తే ఐదేళ్లు ఇబ్బందులు పడడం ఖాయమన్నారు. పేదలందరికీ మేలు చేసే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంగా చేయాలని కోరారు. నరసన్నపేట ఎమ్మెల్యేగా ధర్మాన కృష్ణదాస్, ఎంపీగా తనను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. నరసన్నపేటలో టీడీపీ అభ్యర్థి రమణమూర్తికి ఓటు వేస్తే నిరూపయోగం అవుతుందని అన్నారు. ఆయన కింజరాపు కుటుంబానికి డమ్మీ అని వ్యాఖ్యానించారు. అదే దాసన్నకు ఓటు వేస్తే మంత్రి అవుతారని అన్నారు. అంతకుముందు పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు కృష్ణచైతన్య మాట్లాడుతూ.. ఉర్లాం గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేశామన్నారు. డీబీటీ ద్వారా రూ. 17 కోట్లు ప్రజలకు లబ్ధి చేకూరిందన్నారు. అర్హులందరికీ జగనన్న కాలనీ ఇళ్లు ఇచ్చామని తెలిపారు. రోడ్లు అభివృద్ధి చేశామని, పాఠశాలల రూపురేఖలు మార్చామని, మహిళా కళాశాల ఏర్పాటు చేశామని వివరించారు. ధర్మాన కృష్ణదాస్‌ను గెలిపిస్తే మరిన్ని మంచి పనులు చేస్తామని హామీ ఇచ్చారు. ఉర్లాం పంచాయతీ పరిధి మతలబుపేట, జగ్గునాయుడుపేట, చింతువానిపేట, బద్దవానిపేట, కుమ్మరిపేటల్లో ప్రచారం నిర్వహించారు. డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, ఎంపీపీ ఆరంగి మురళి, ఉర్లాం సర్పంచ్ పోలాకి నర్సింహమూర్తి, ఎంపీటీసీ సభ్యురాలు నడిమింటి లక్ష్మి, నాయకులు చింతు రామారావు, సురంగి నర్సింగరావు, రాడ నర్సునాయు డు, సతివాడ రామినాయుడు, పోలాకి రమణయ్య ఉన్నారు.

చంద్రబాబును నమ్మవద్దు

- ఎన్నికల ప్రచారంలో టెక్కలి వైఎస్సార్‌సీపీ అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్



కోటబొమ్మాళి: హరిశ్చంద్రపురంలో ప్రచారం చేస్తున్న దువ్వాడ శ్రీనివాస్

ప్రచార పర్వం

కోటబొమ్మాళి: టీడీపీ నాయకుడు చంద్రబాబు ఇస్తున్న హామీలను నమ్మవద్దని టెక్కలి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కూటమి ప్రకటించిన మేనిఫెస్టోను నమ్మేస్థితిలో ప్రజలు లేరని చెప్పారు. ఈ నెల 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపిస్తే ఈ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని చెప్పారు. మండలంలోని వింజాంపాడు, హరిశ్చంద్రపురం, సాలిపేట, చిన్న వెంకటాపురం, తులసిపేట, చిట్టివలస, చవితిపేట, నిమ్మాడ, చిన్నబమ్మిడి, వాండ్రాడ, పెద్దబమ్మిడి, గట్లపాడు, నర్సింగపల్లి, తిలారు, నారాయణవలస, సోడాం, రేగులపాడు గ్రామాల్లో గురువారం ముమ్మరంగా ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2019లో ఇచ్చిన అన్నిహామీలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసి ప్రజల మన్ననలు పొందారన్నారు. 2014 ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను చంద్రబాబు మోసం చేశారన్నారు. ఎన్నికల వేళ అమలు చేయలేని వాగ్దానాలతో ప్రజలను మోసం చేసేందుకు దొంగ హామీలను గుప్పిస్తున్నారన్నారు. అన్నివర్గాల సంక్షేమానికి కృషి చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా ప్రజలు నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పేరాడ తిలక్‌ను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు చింతాడ మంజు, జెడ్పీటీసీ సభ్యుడు దుబ్బ వెంకటరావు, మండల పార్టీ కన్వీనర్ నూక సత్యరాజు, మండల ప్రత్యేక ఆహ్వానితులు రోణంకి మల్లయ్య, అన్నెపు రామారావు, కాళింగ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్.హేమసుందరరాజు, ఏఎంసీ వైస్‌చైర్మన్ బొడ్డు వెంకటరమణ, జేసీఎస్ మండల ఇన్‌చార్జి జి.నాగభూషణరావు, మండల విప్ బొడ్డు అప్పన్న, పార్టీ నాయకులు దుక్క రామక్రిష్ణ, పేడాడ వెంకటరావు, సుంకరి జనార్దన, మెట్ట సింహాచలం, గురువెల్లి కేశవరావు, రెడ్డి లక్ష్మణ, చింతాడ అనిరుద్రుడు, కాళ్ల సంజీవరావు, అల్లు కల్యాణి, బగాది దివాకర్, పూజారి సత్యం, వాన అసిరినాయుడు, కామినాయుడు ఉన్నారు.

ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయండి



నందిగాం: బడగాంలో ప్రచారం చేస్తున్న పేరాడ భార్గవి

నందిగాం: ఈ నెల 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని శ్రీకాకుళం ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్ సతీమణి, జెడ్పీటీసీ సభ్యురాలు భార్గవి కోరారు. బడగాం పంచాయతీలోని దేవుపురం, కొండతెంబూరు, తురుకులకోట, పాలవసలపేట గ్రామాల్లో నాయకులతో కలిసి ప్రచారం చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో జరిగిన లబ్ధిని వివరించి ఓట్లను అభ్యర్థించారు. పది సంవత్సరాలుగా గెలుస్తున్న అచ్చెన్నాయుడు, రామ్మోహన్ నాయుడు ఈ ప్రాంతానికి చేసిందేమీ లేదన్నారు. రానున్న ఎన్నికల్లో ఎంపీగా పేరాడ తిలక్, ఎమ్మెల్యేగా దువ్వాడ శ్రీనివాస్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి, నాయకులు కురమాన బాలక్రిష్ణారావు, యర్ర చక్రవర్తి, తమిరె ఫాల్గుణరావు, కూన శాంతారావు, రేగల కూర్మారావు, బోరుభద్ర సోమేశ్వరరావు, అక్కురాడ లోకనాథం, కణితి గిరి, కింతల శేషగిరి, పోలాకి మోహనరావు, పెయ్యిల క్రిష్ణారావు, మడపాల తిరుపతిరావు, అట్టాడ శ్రీనివాసరావు, యర్ర విశ్వశాంతి, కవిటి వీరన్న, నారంనాయుడు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే సంక్షేమం సాధ్యం



నందిగాం: వేణుగోపాలపురంలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ శ్రీరామమూర్తి తదితరులు

నందిగాం: గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందాలన్నా, పేదలకు సంక్షేమ పథకాలు కావాలన్నా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. సంక్షేమ పథకాలన్నీ కొనసాగాలంటే జగన్‌ను మరోసారి గెలిపించాలని కోరారు. ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి, జేసీఎస్ మండల ఇన్‌చార్జి జద్యాడ జయరాం తదితరులు నందిగాం పంచాయతీ పరిధిలోని వేణుగోపాలపురం, కొండపేట గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఎంపీగా పేరాడ తిలక్, ఎమ్మెల్యేగా దువ్వాడ శ్రీనివాస్‌ను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. నాయకులు కురమాన బాలక్రిష్ణారావు, మండల పార్టీ అధ్యక్షుడు తమిరె ఫాల్గుణరావు, అంబోడి విష్ణు, అక్కురాడ లోకనాథం, మాదిన గోపాలక్రిష్ణ, పాము శ్రీరాములు ఉన్నారు.



కోటబొమ్మాళి: వింజాంపాడులో ర్యాలీగా వెళ్తున్న దువ్వాడ శ్రీనివాస్, పార్టీ శ్రేణులు

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించండి



సారవకోట: పెద్దగుజ్జువాడలో వేతనదారులతో మాట్లాడుతున్న పేరాడ రమేష్

సారవకోట: ఈ నెల 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థులను గెలిపించాలని శ్రీకాకుళం ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్ సోదరుడు రమేష్ కోరారు. మండలంలోని పెద్దగుజ్జువాడ, మాకువ, బొంతు, సారవకోట, అలుదు తదితర గ్రామాలలో వైఎస్సార్‌సీపీ నాయకులు, ఉపాధి వేతనదారులను గురువారం కలిసి ప్రచారం చేశారు. ప్రజా ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించాలన్నారు. ఎంపీగా పేరాడ తిలక్, నరసన్నపేట ఎమ్మెల్యేగా ధర్మాన కృష్ణదాస్‌ను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఆయనతో పాటు పెద్దగుజ్జువాడ మాజీ సర్పంచ్ డిల్లీరావు ఉన్నారు.

క్లుప్తంగా

'టీడీపీ మ్యానిఫెస్టో ఒక బూటకం'



తేలుకుంచిలో ప్రచారం నిర్వహిస్తున్న సాయిరాజ్

ఇచ్ఛాపురం రూరల్: టీడీపీ విడుదల చేసిన మ్యానిఫెస్టో ఒక బూటకమని, ఎట్టి పరిస్థితిలోనూ ప్రజలు నమ్మే పరిస్థితి లేదని మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ అన్నారు. మండలంలోని తేలుకుంచిలో ఎన్నికల ప్రచారం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2014లో 600 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక ప్రజలను చంద్రబాబు మోసగించారని గుర్తుచేశారు. కానీ 2019 ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేశారన్నారు. విశ్వసనీయత కలిగిన వైఎస్సార్‌సీపీకి రానున్న ఎన్నికల్లో ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు, సర్పంచ్ పాతిర్ల రాజశేఖర రెడ్డి, ఎంపీపీ బోర పుష్ప, సీడాప్ చైర్మన్ సాడి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరావురెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సల్ల దేవరాజు, వైస్ ఎంపీపీ దువ్వు వివేకానందరెడ్డి, మండల జేసీఎస్ కన్వీనర్ ఆశి పురుషోత్తమరెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు పిట్ట హేమలత, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, మాజీ జెడ్పీటీసీ దక్కత నూకయ్యరెడ్డి, మద్ది దుర్యోధనరెడ్డి, పిరియా జాగృతి, రంగాల జానీ, లిట్టుపాడీ, గానాల చిరంజీవి, నైనా తేజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'వైఎస్సార్‌సీపీని గెలిపించండి'



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న జెడ్పీటీసీ యశోద

సోంపేట: రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని మరోసారి గెలిపించాలని జెడ్పీటీసీ తడక యశోద కోరారు. మండలంలోని పలాసపురం పంచాయతీలో సర్పంచ్ తడక జోగారావుతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని గురువారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో జరిగిన మేలును వివరించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం గెలిస్తే సంక్షేమం ఇంటి వద్దకే వస్తుందన్నారు. ఫ్యాను గుర్తుపై రెండు ఓట్లువేసి ఎమ్మెల్యేగా పిరియా విజయను, ఎంపీగా పేరాడ తిలక్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పోలాకి రమణ, పార్టీ నాయకులు పిరియా అప్పలస్వామి, బి.రామ తదితరులు పాల్గొన్నారు.

పునరావాస కేంద్ర నిర్మాణానికి సాయం

కంచిలి: మండలంలోని మండపల్లి గ్రామంలో సీతయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వానప్రస్థాశ్రమం ఆవరణలో దివ్యాంగ చిన్నారుల పునరావాస కేంద్రాన్ని నూతనంగా నిర్మిస్తున్నారు. దీనికి ఇచ్ఛాపురం మండలం తేలుకుంచి గ్రామస్తులు గురువారం సాయం అందించారు. గ్రామానికి చెందిన వైటీఎస్ఎఫ్ గ్రూపు యువకులు 60 సిమెంట్ బస్తాలకు తగ్గట్టుగా రూ.21,100 లను ఫౌండేషన్ వ్యవస్థాపకుడు గుళ్ల రమేష్‌కు గురువారం అందజేశారు. ఈ గ్రూపు సభ్యులు ఇదివరకే నిత్యాన్నదానం సేవలను కూడా కొనసాగిస్తున్నారని రమేష్ తెలిపారు.

మంత్రి సీదిరి ప్రచారం నేడు

వజ్రపుకొత్తూరు: మండలంలో మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు శుక్రవారం ముమ్మరంగా ఎన్నికల ప్రచారం చేపట్టనున్నట్లు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ క్లస్టర్ ఇన్‌చార్జి దున్న బాలరాజు తెలిపారు. సుంకర జగన్నాథపురం, పాతటెక్కలి, ఉద్దానం రామకృష్ణాపురం, అమలపాడు గ్రామాల్లో ప్రచారం ఉంటుందన్నారు. నియోజకవర్గ ముఖ్య నేతలతో పాటు, క్రియాశీలక కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని కోరారు.

'తాబేళ్లను సంరక్షించాలి'



తాబేలు పిల్లలను సముద్రంలోకి విడిచిపెడుతున్న దృశ్యం

సోంపేట: ఆలివ్ రిడ్లే తాబేళ్లను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కాశీబుగ్గ రేంజ్ ఆఫీసర్ మురళీకృష్ణం నాయుడు అన్నారు. మండలంలోని ఇస్కలపాలేం గ్రామంలో ట్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సముద్ర తాబేళ్ల సంరక్షణ కేంద్రం నుంచి 1,051 తాబేలు పిల్లలను సముద్రంలోకి అటవీ శాఖాధికారులు గురువారం విడిచిపెట్టారు. ఈ సందర్భంగా మురళీకృష్ణం నాయుడు మాట్లాడుతూ సముద్రపు తాబేళ్లు పర్యావరణానికి, సముద్రానికి ఎంతో మేలు చేకూరుస్తాయన్నారు. మత్స్యకారులు చేపలు వేటాడే విధానంలో మార్పుల వలన సముద్రంలో తాబేళ్లు అంతరించిపోతున్నాయని పేర్కొన్నారు. మత్స్యకారులు వేసవికాలంలో తాబేలు గుడ్లను సేకరించి, పొదిగిన అనంతరం పిల్లలను సముద్రంలోకి విడిచిపెట్టాలని సూచించారు.

గుర్తున్నాయా ఆ రోజులు.. రేషన్ తీసుకోవాలంటే గంటల తరబడి నిరీక్షించాల్సి వచ్చేది. వేలి ముద్ర పడకపోయినా, నెట్‌వర్క్ లేకపోయినా నిరాశగా వెనుదిరగాల్సి వచ్చేది. కూలి పని మానుకుని మరీ డీలర్ షాపు వద్ద పడిగాపులు కాయాల్సిన పరిస్థితులు ఉండేవి. మరి ఇప్పుడో.. ఇంటి వద్దకే వాహనం వస్తోంది. పెద్దగా ప్రయాస లేకుండానే రేషన్ అందుతోంది.
ఈ ఎండీయూ వాహనాల ద్వారా యువతకు ఉపాధి కూడా దొరికింది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో జరిగిన మేలు ఇది.



టెక్కలి మండలం లింగాలవలస పంచాయతీ హరిపురం గ్రామంలో లబ్ధిదారుల చెంతకే ఎండియూ వాహనాలతో రేషన్ సరుకులు ఇస్తున్న ఆపరేటర్లు (ఫైల్)

రేషన్ బండి..

కష్టాలు తీరాయండి

- విప్లవాత్మకంగా ఇంటికే రేషన్ పంపిణీ పథకం
- గత ప్రభుత్వంలో రోజుల తరబడి పడిగాపులు
- ఎండీయూ వాహనాలతో యువతకు ఉపాధి



టెక్కలి:

టెక్కలి మండలం లింగాలవలస పంచాయతీ పరిధి హరిపురం గ్రామానికి చెందిన రోణంకి ఆదిలక్ష్మి ఐదేళ్ల కిందటి వరకు రేషన్ బియ్యం కోసం ఐదు కిలోమీటర్ల దూరంలోని లింగాలవలస వెళ్లేవారు. అక్కడ రెండు మూడు రోజులు పడిగాపులు కాస్తే తప్ప రేషన్ అందేది కాదు. ఒక్కోసారి సాంకేతిక కారణాలు చెప్పి రేషన్ బియ్యం ఇచ్చేవారు కాదు. ఆదిలక్ష్మికే కాదు వేలాది మందికి ఇదే పరిస్థితి ఎదురయ్యేది. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సీఎం అయ్యాక ప్రవేశపెట్టిన ఎండీయూ వాహనాలతో ఈ అవస్థలన్నీ మటుమాయమైపోయాయి. ఇంటి వద్దనే రేషన్ బియ్యం అందుతోంది. గత టీడీపీ ప్రభుత్వం పాలన వరకు జిల్లా వ్యాప్తంగా మారుమూల గిరిజన గ్రామాలు, పల్లెల్లో రేషన్ లబ్ధిదారులకు రేషన్ సక్రమంగా అందేది కాదు. ఒక్కో నెల సాంకేతిక కారణాలతో రేషన్ బియ్యం అందని దుస్థితి ఉండేది. అలాంటి పరిస్థితులకు స్వస్తి పలికేలా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రూపకల్పన చేసిన ఇంటి వద్దకే రేషన్ బియ్యం పంపిణీ పథకం ఒక విప్లవాత్మకంగా మారింది. ఈ పథకం ద్వారా ఒక వైపు లబ్ధిదారు ల చెంతకే రేషన్ అందడంతో పాటు సుమారు 844 మంది నిరుద్యోగ యువతకు ఎండీయూ వాహనాల ద్వారా ఉపాధి లభించింది.

422 ఎండీయూ వాహనాలతో..

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రూపకల్పన చేసిన ఇంటి వద్దకే రేషన్ వ్యవస్థతో ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా సుమారు 422 ఎండీయూ వాహనాలతో ప్రతీ నెల 6,74,871 రైస్ కార్డుల్లో ఉన్న సుమారు 19,88,491 సభ్యులకు రేషన్ సరుకులు అందజేస్తున్నారు. ఈ వ్యవస్థ వల్ల ప్రతి నెలా ఇంటి వద్దకే రేషన్ అందుతోందని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

పనులు మానుకునేవాళ్లం



తెలుగుదేశం ప్రభుత్వంలో రేషన్ బియ్యం కావాలంటే, మా కూలి పనులు మానుకుని రోజుల తరబడి టెక్కలిలో డీలర్ దగ్గరకు, మా ఊరికి తిరిగే వాళ్లం. ఒక్కో సారి బియ్యం ఇచ్చే వాళ్లు కాదు. బియ్యం లేకపోవడంతో మా ఊరిలో అందరూ ఇబ్బందులు పడేవాళ్లం. ఇప్పుడు జగనన్న పాలనలో మా ఊరికే రేషన్ బియ్యం వస్తున్నాయి.

– కిల్లాన రిట్టిక, నవరగోపాలపురం, టెక్కలి మండలం.

రోజుల తరబడి తిరిగేవాళ్లం



గత టీడీపీ ప్రభుత్వంలో ప్రతి నెల రేషన్ బియ్యం కోసం రోజుల తరబడి తిరిగేవాళ్లం. ఉదయాన్నే ఇంటి నుంచి ఆటోలతో బయల్దేరి రేషన్ డిపో దగ్గరకు వెళితే, అక్కడ గంటల కొద్దీ కాపలా కాసేవాళ్లం. ఒక్కో సారి రెండు మూడు రోజులు గడచిన తర్వాత రేషన్ బియ్యం ఇచ్చేవాళ్లు. ఇప్పుడు మా ఊరికే రేష న్ బండి వస్తోంది. సీఎం జగన్ బాబు దయ వల్ల రేషన్ కష్టాలు తీరాయి.

– రోణంకి ఆదిలక్ష్మి, హరిపురం,లింగాలవలస పంచాయతీ, టెక్కలి మండలం

వైఎస్సార్‌సీపీతోనే జంట నగరాల అభివృద్ధి



పద్మనాభపురం ప్రచారంలో మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు

- మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు
- మున్సిపాలిటీలో ముమ్మరంగా ప్రచారం

కాశీబుగ్గ: అప్పట్లో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్సార్ హయాంలో, ఇప్పుడు మరలా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలోనే పలాస–కాశీబుగ్గ జంట నగరాల అభివృద్ధి జరిగిందని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 3, 15, 13, 21 వార్డుల్లో ఎన్నికల ప్రచారం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ఐదేళ్లలో రోడ్ల విస్తరణ, సీసీ రోడ్లు, సీసీ డ్రెన్లు, కళాశాలలు, హెల్త్ సెంటర్లు నిర్మించామని తెలియజేశారు. రూ.100 కోట్లుతో ప్రతి ఇంటికీ తాగునీటి స్కీమ్ తెచ్చామని పేర్కొన్నారు. నూతన పారిశ్రామిక వాడకు శంకుస్థాపన, ఏపీ టిడ్కో ఇళ్ల పంపిణీ, జగనన్న కాలనీ ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. నిష్పక్షపాతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు అందజేశామని తెలియజేశారు. ప్రజలకు నిరంతరం మంచి చేసిన ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని కోరారు.

ఎన్నికలొస్తేనే శిరీషకు ప్రజలు గుర్తొస్తారు

ప్రతీసారి ఎన్నికలు వస్తేనే గౌతు కుటుంబానికి ప్రజలు గుర్తొస్తారని మంత్రి సీదిరి దుయ్యబట్టారు. 2019 ఎన్నికల తర్వాత గౌతు శివాజీ, శిరీష ఇప్పుడే మరలా కనిపిస్తున్నారని ఎద్దేవా చేశారు. మధ్యలో ఐదేళ్లు ఎక్కడైనా కనిపించారా అని ప్రశ్నించారు. కరోనా సమయంలో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే, వారు మాత్రం వైజాగ్ ప్యాలెస్‌లో ఏసీ గదికి పరిమితమయ్యారని గుర్తుచేశారు. జంట పట్టణాల్లో ఎవరికి ఎటువంటి కష్టం వచ్చినా తాము క్షణాల్లో అక్కడ ఉండేవారమని పేర్కొన్నారు. గౌతు కుటుంబం ఇన్నేళ్లలో చేయలేని అభివృద్ధి, కేవలం ఐదేళ్లలో చేశామని తెలియజేశారు. మంచి చేసిన తనను ఎమ్మెల్యేగా, పేరాడ తిలక్‌ను ఎంపీగా ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు బోర కృష్ణారావు, మీసాల సురేష్‌బాబు, సీనియర్ నాయకుడు హనుమంతు వెంకటరావుదొర, సీహెచ్‌సీ చైర్మన్ భవానీశంకర్, కౌన్సిలర్లు సవర సోమేష్, బల్ల రేవతి, పప్పల ప్రసాదరావు, వల్లభ వైకుంఠరావు, ఎస్.సింహాచలం, డి.దిలీప్‌కుమార్, బడకల బాలమ్మ, పిచ్చుకల అజయ్, సన్యాసి అప్పో, గౌరీ త్యాడి, సుజాత పండా, బోర చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.



మంత్రి సీదిరికి బొట్టు పెడుతున్న మహిళలు

జగనన్నకే ప్రజల సంపూర్ణ మద్దతు

- ఎమ్మెల్సీ నర్తు రామారావు



జక్కరలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు తదితరులు

కంచిలి: గత ఐదేళ్లలో చేసిన మంచి పనులకు ఫలితంగా సీఎం జగనన్నకు ప్రజల సంపూర్ణ మద్దతు లభిస్తోందని శ్రీకాకుళం జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. మండలంలోని కేసరపడ పంచాయతీలో ఎన్నికల ప్రచారం గురువారం నిర్వహించారు. దీనిలో భాగంగా కేసరపడ, జక్కర, సామంత జక్కర, జక్కర కాలనీ ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలిపాల్సిందిగా కోరారు. ఈనెల 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లువేసి ఎమ్మెల్యేగా పిరియా విజయను, ఎంపీగా పేరాడ తిలక్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షి, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, మండల పార్టీ సీనియర్ నేత ఇప్పిలి కృష్ణారావు, స్థానిక నేతలు కప్పల యుగంధర్, మెండ ప్రకాశరావు, డొక్కరి బలరాం, ఈశ్వరమ్మ, తలగాన తిరుపతి, బతకల ధర్మారావు, లింగం కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

'వైఎస్సార్‌సీపీ గెలుపు అభివృద్ధికి పిలుపు'



ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు, మాజీ ఎమ్మెల్యేలు సాయిరాజ్, నరేష్‌కుమార్ తదితరులు

కవిటి: రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపు అభివృద్ధికి పిలుపు అని ఎమ్మెల్సీ నర్తు రామారావు, మాజీ ఎమ్మెల్యేలు పిరియా సాయిరాజ్, నరేష్‌కుమార్ అగర్వాలాలు అన్నారు. కవిటి పట్టణంలో గురువారం ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పట్టణంలో అపరిష్కృతంగా నిలిపోయిన ప్రధాన రహదారి ఎస్‌కేఈ రోడ్డు అభివృద్ధిలో భాగంగా కె.కొత్తూరు నుంచి కవిటి మహలక్ష్మీ థియేటర్ వరకు సువిశాలమైన రహదారి నిర్మాణం, మురికి కాలువల నిర్మాణం వంటి అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. నాడు–నేడు పథకంలో భాగంగా జీజే కళాశాల, ఉన్నత పాఠశాలలను అభివృద్ధి చేసిన విషయాన్ని వివరించారు. అలాగే పార్టీలకు అతీతంగా అర్హులందరికీ నిష్పక్షపాతంగా సంక్షేమ పథకాలు అందజేశామని తెలియజేశారు. అనునిత్యం ప్రజలకు మంచి చేసిన ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఈనెల 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లువేసి ఎమ్మెల్యేగా పిరియా విజయను, ఎంపీగా పేరాడ తిలక్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నేతలు కడియాల ప్రకాష్, జల్లు యుగంధర్, ఎన్.బాబూరావు, పి.లక్ష్మణరావు, పి.నీలాచలం, పి.శేఖర్, పి.కృష్ణారావు, ఎం.సీతారాం, బి.రమణమూర్తి, బి.నాగు, జన్ని లోకనాథం, పి.శ్రీరాములు, మాజీ ఏఎంసీ చైర్మన్ కొల్లి ఈశ్వరరావు, పి.జయరావు, ఎం.లచ్చయ్య, నర్తు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మామిడిపల్లిలో పల్లెనిద్ర



మామిడిపల్లిలో పల్లెనిద్ర చేస్తున్న పిరియా విజయ

సోంపేట: మండలంలోని మామిడిపల్లి గ్రామంలో ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి పిరియా విజయ గురువారం పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా గ్రామంలోని వీధుల్లో ప్రజలతో కలియ తిరిగారు. అనంతరం రచ్చబండ వద్ద మహిళలు, రైతులతో సమావేశమయ్యారు. రైతు భరోసా కేంద్రాలు గ్రామాల్లో ఏర్పాటు చేయడం వలన రైతులకు అన్నిరకాల వసతులు గ్రామాల్లోనే అందుతున్నాయన్నారు. రాత్రి అల్పాహారం తీసుకొని నిద్రించారు. కార్యక్రమంలో సర్పంచ్ పాతిన శేషగిరి, ఎంపీటీసీ దున్న మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తో పేదల కళ్లలో ఆనందం

- వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం అభ్యర్థి పిరియా విజయ



ఉప్పలాం పంచాయతీలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న విజయ

సోంపేట: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో పేదల కళ్లలో ఆనందం వచ్చిందని ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి పిరియా విజయ అన్నారు. మండలంలోని తాళభద్ర, సిరిమామిడి, ఉప్పలాం, శాసనాం, మామిడిపల్లి పంచాయతీల పరిధిలోని గ్రామాల్లో ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్, జెడ్పీటీసీ తడక యశోదతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వైఎస్సార్‌సీపీ పాలనలో అర్హులందరికీ నిష్పక్షపాతంగా సంక్షేమ పథకాలు అందజేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో సంక్షేమంతో పాటు పెద్ద ఎత్తున అభివృద్ధి జరిగిందని తెలియజేశారు. గత ఎన్నికల్లో ఇచ్చిన మ్యానిఫెస్టోను దాదాపుగా అమలు చేశామని వెల్లడించారు. మంచి చేసిన ప్రభుత్వాన్ని మరలా ఆదరించాలని కోరారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పేరాడ తిలక్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శిలగాన భాస్కరరావు, జేసీఎస్ కన్వీనర్ బుద్ధాన శ్రీకృష్ణ, పార్టీ నాయకులు పాతిన శేషగిరి, దున్న మాధవరావు, బైపల్లి మాధవరావు, ఉగ్రపల్లి తిరుపతి, కృష్ణారావు, పుక్కళ్ల కామేశ్వరరావు, బైపల్లి రామారావు, సింహాచలం, ఆర్జాల పాపారావు తదితరులు పాల్గొన్నారు.

గుడ్ మార్నింగ్ సీహెచ్ కపాసుకుద్ది



గ్రామంలోని వృద్ధురాలితో మాట్లాడుతున్న విజయ

కవిటి: మండలంలోని సీహెచ్ కపాసుకుద్ది సచివాలయం పరిధిలో బుధవారం రాత్రి పల్లెనిద్ర అనంతరం ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ గుడ్ మార్నింగ్ సీహెచ్ కపాసుకుద్ది కార్యక్రమంలో గురువాం పాల్గొన్నారు. టీ తాగిన అనంతరం వీధుల్లో స్థానికులతో కలిసి తిరిగారు. పాన్‌షాప్‌ల వద్ద పలువురితో ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కె.ప్రకాష్, కె.దమయంతి, బెందాళం జయప్రకాష్, జల్లు యుగంధర్, జల్లు నరేష్, పులకల శ్రీరాములు, లోహిదాస్‌రెడ్డి పాల్గొన్నారు.

'యువత రాజకీయాల్లో రాణించాలి'



యువతకు మ్యానిఫెస్టో వివరిస్తున్న జాగృతి

ఇచ్ఛాపురం రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు అన్ని రంగాలతో పాటు యువత రాజకీయ రంగంలో కూడా రాణించాలని పిరియా జాగృతి అన్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె స్వర్ణ భారతి విద్యాసంస్థల కో–ఆర్డినేటర్ చాట్ల నీలిమతో కలిసి తేలుకుంచిలో యువతీ, యువకులతో ప్రత్యేకంగా నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. యువకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి యువత ఉజ్వల భవిష్యత్తుకు శ్రమిస్తున్నారని, మరలా జగనన్ననే ముఖ్యమంత్రిగా చేయడం మనందరి లక్ష్యమన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయునికి గాయాలు

కాశీబుగ్గ: మందస మండలం మందస గ్రామానికి సమీపంలోని జాతీయ రహదారి కూడలి వద్ద గురువారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. మందస గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు ఎ.షణ్ముఖరావు బైక్‌పై ప్రయాణిస్తూ ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. గాయాలపాలైన షణ్ముఖరావుకు స్థానికులు, వాహనదారులు స్పందించి సపర్యలు చేసి సమీపంలో ఉన్న హరిపురం ప్రభుత్వ సామాజిక ఆస్పత్రికి తరలించారు. ఎండ తీవ్రతకు వడదెబ్బ తగిలి స్పృహ తప్పి పడిపోయి ఉండవచ్చునని అంచనా వేస్తున్నారు.